
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 36 | 09-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar



# ఆరుగురు సజీవ దహనం

## బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు

- పెద్ద ఎత్తున చెలరేగిన మంటలు
- మరికొందరికి తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం


- సహాయక చర్యలు చేపట్టిన అగ్ని మాపక సిబ్బంది
- కోనసీమ జిల్లా రాయవరం 'సమీపంలో అగ్ని ప్రమాదం



రాష్ట్రంలో మాటలకు అందని విషాదం నెలకొంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని రాయవరం సమీపంలో లక్ష్మీ గణపతి ఫైర్ వర్క్స్ పేరిట బాణసంచా తయారీ కేంద్రం ఉంది. రానున్న దీపావళిని దృష్టిలో ఉంచుకుని అక్కడ భారీ స్థాయిలో బాణసంచా తయారు చేస్తున్నారు. రోజుటి మాదిరే ఇవాళ ఉదయం కూలీలు ఆ ఫ్యాక్టరీలో పనికి వచ్చారు. బాణసంచా తయారు చేసే క్రమంలో ఏమి జరిగిందో భారీ పేలుడు సంభవించింది. దీంతో భారీ స్థాయిలో మంటలు ఎగసిప డుతున్నాయి. ఈ ఘోర అగ్ని ప్రమాదంలో ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం ఆరుగురు మంటల్లో కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. మరి కొంతమందికి తీవ్ర గాయాల య్యాయి. వారిని వివిధ ఆస్పత్రు లకు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంట లు అదుపు చేస్తున్నారు. ఘటనా స్థలంలో ఇంకా మంటలు ఎగసిప డుతున్నాయి.

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

### హోం మంత్రి వంగలపూడి అనిత



మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విశాఖపట్నం హోటల్ గ్రాండ్ బే న్యూలో జరిగిన ఎఫ్ఎస్ఐసీసీఐ లేడీస్ ఆర్గనైజేషన్ విజ యవాడ చాప్టర్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గ్రామీణ కళాకారుల నుంచి డిజిటల్ నూతన ఆవిష్కరణల వరకు ప్రోత్సాహం ఇస్తూ మహిళలకు మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. మహిళల రక్షణ, సైబర్ బులీయింగ్ పై వారు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానాలు ఇచ్చారు. ఎఫ్ఎస్ఐసీసీఐ, స్థానిక మహిళా సంఘాల సహకా రంతో మహిళల రక్షణా చర్యలు పెంచు తామన్నారు. 24 గంటలు పనిచేసేలా హెల్ప్ లైన్, ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్ లైన్ వేదికలను మహిళ లకు సురక్షితంగా ఉంచడమే లక్ష్యంగా ప్రభుత్వం చేస్తుందన్నారు. అనంతరం పారిశు ధ్య కార్మికులకు దుస్తులు, కుక్కర్లు అందజేశారు.



# రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులు

## ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం

### 30 ప్రాజెక్టుల ద్వారా 67 వేల ఉద్యోగాలు
### సీఎం చంద్రబాబు
### రాష్ట్రంలో అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్టిమెంట్

రాష్ట్రానికి రూ. 1.14 లక్షల కోట్ల పెట్టుబ డులు రానున్నాయి. ఈ మేరకు ఇవాళ సచివా లయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, దుర్గేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, సుభాశ్, అనగాని సత్యప్రసాద్, సీఎస్ కె. విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, పర్యాటక శాఖ ఉన్నతాధికా రులు హాజరయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం వచ్చిన వివిధ ప్రతిపాదనలపై ఎస్ఐపీబీ సమావేశంలో చర్చ జరిగింది.



# మెడికల్ కాలేజీలపై జగన్ కు 10 ప్రశ్నలు

### సంధించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
### పులివెందులకు రూ.600 కోట్లు కేటాయింపు..
### నర్సీపట్నంకు రూ.10 కోట్లే ఇవ్వడంపై నిలదీత

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆగన్ అనకా పల్లి జిల్లా నర్సీపట్నం పర్యటన సందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పది పశ్నలను సంధించారు. మెడికల్ కాలేజీ సందర్శనకు రేపు మాజీ సీఎం వెళుతున్న సందర్భంగా ఇవాళ మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తన ప్రశ్నలకు జగన్ బహిరం గంగా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. పులివెందుల వైద్య కళాశాలకు రూ.600 కోట్లు ఖర్చు చేసిన వైసీపీ ప్రభుత్వం నర్సీపట్నం కాలేజీకి కేవలం రూ.10 కోట్లే ఎందుకు ఖర్చు చేశారని ప్రశ్నించారు. మూడేళ్లలో కేవలం రూ.10 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 2025-26లో నర్సీపట్నం కాలేజీలో 150 ఎంబీబీఎస్ సీట్లకు ప్రవేశాలు కల్పిస్తానని ఎలా హామీ ఇచ్చారని నిలదీశారు.

# ప్రధాని పర్యటనపై మంత్రి జనార్ధన్రెడ్డి సమీక్ష

### సమర్థంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం



ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ.సిరి, ఆర్అండ్ బీ ఎస్ఈ, ఈఈలతో మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాని పర్యటన వేళ జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా ట్రాఫిక్ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆర్ అండ్ బీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ రహదారుల్లో అకస్మాత్తుగా ట్రాఫిక్ స్థంభించిపోయే సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా ఎస్కేప్ రోడ్డు మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. శ్రీశైలంలోనూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అవసరమైతే, ఇతర జిల్లాల ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఉపయోగించుకుని సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి జనార్ధన్రెడ్డి ఆదేశించారు.




# సీజేఐపై దాడియత్నం గర్హనీయం

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించడం న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. మంగళవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీజేఐపై చెప్పు విసరడం గర్హనీయమన్నారు

# తితిదేలో వైకాపా కోవర్టులు!

ఎప్పటికప్పుడు భూమనకు
సమాచారం చేరవేస్తున్న
తీరు
పాలకమండలి
ఎజెండాలో అంశాల
వెల్లడిపై అనుమానాలు
తితిదేలో తన వర్గంవాళ్లు
ఎంతోమంది ఉన్నారంటూ గతంలో
ప్రకటించిన భూమన

# జోహో మెయిల్కు మారిన అమిత్ షా..



దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపును కేంద్రమంత్రులు అందిపుచ్చుకుంటున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. "హలో.. నేను జోహో మెయిల్కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్" అని అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్కే పంపాలని చెప్పారు. భారత్పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. "భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి" అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు.

# అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ సలహా కమిటీ నియామకం

అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అభివృద్ధి కోసం 21 మందితో సలహా కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కమిటీ ఛైర్మన్గా నీతి ఆయోగ్ సభ్యులు వీకే సారస్వత్, కో-ఛైర్మన్గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, కమిటీ సభ్య కార్యదర్శిగా ఎస్ఆర్ఎం గ్రూప్ డైరెక్టర్ నారాయణరావు నియమితులయ్యారు. వీరితో పాటు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, హైడ్రోజన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఆర్కే మల్హోత్రా, జాతీయ స్థాయిలో పేరొందిన వివిధ సంస్థల ప్రతినిధులను సభ్యులుగా నియమించారు. జులై 18, 19వ తేదీల్లో అమరావతిలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ తీర్మానాల మేరకు కమిటీని నియమించారు.

# విద్య తోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి.

**– ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు**

**సింగరాయకొండ ప్రజలకి చేరువ ప్రతినిధి**
గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు విద్యాతో పాటు క్రీడానైపుణ్యం మెరుగు పరుచుకుని ఉన్నత స్థాయిలో నిలవాలని సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కత్తి శ్రీనివాసులు,చెన్నిపాడు హెచ్.ఎం ఎ. వేణుగోపాల్ రావు పిలుపు ఇచ్చారు. బుధవారం పాఠశాల క్రీడా మైదానం లో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అందర్ 19 విభాగం లో బాలుర అథ్లెటిక్స్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పించడం హర్షణీయం అన్నారు. ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అకడమిక్ చదువులతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వేల్పుల వెంకట్రావు మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించిన వనరులతో పాటు స్థానికంగా దాతల సహకారం తో క్రీడా నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని క్రీడాకారులను



కోరారు. క్రీడా కారులకు సమయ పాలన, కఠోర శ్రమ, క్రమ శిక్షణ,పోటీ తత్వం,క్రీడాస్పూర్తి తో క్రీడాకారులు సాధన చేయాలన్నారు.ఈ పోటీలలో పొన్నలూరు మండలం చెన్నిపాడు పాఠశాల పదవ తరగతి చదువుతున్న క్రీడా కారుడు డబ్బుగొట్టు మనోహర్ 400 మీటర్లు,800 మీటర్ల పరుగు పందెం లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచాడు.ఈ సందర్భంగా క్రీడాకారులు, పాఠశాల సిబ్బంది పాల్గొని అభినందించారు.

# ఉన్నత పాఠశాలలో హెచ్ ఐ వి, ఎయిడ్స్ ,డ్రగ్స్ పై అవగాహన

**– లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర**

**ఉలవపాడు : ప్రజలకి చేరువ**
మండలంలోని రామాయపట్నం గ్రామంలో హై స్కూల్లో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీజీ సహకారంతో హెచ్ ఐ వి, ఎయిడ్స్ డ్రగ్స్ పై స్కూల్ విద్యార్థులుకు. అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ యం మాట్లాడుతూ హెచ్ ఐ వి అనేది ఒక వైరస్ అని ఇది ఒకరి నుండి మరొకరికి సంక్రమించకుండా హెచ్ ఐ వి పై స్కూల్ స్థాయి నుండి అవగాహన కలిగి ఉండాలని ఎవరు ఇలాంటి వ్యాధులుకు గురి కాకుండా ఉండాలని తెలియజేసినారు స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుచు హెచ్ ఐ వి వైరస్ ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుంది అని, హెచ్ ఐ వి అనేది అంటువ్యాధి కాదని అంటించుకొను వ్యాధి అని, హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారి పట్ల వివక్షత చిన్న చూపు చూడకూడదు అని అలాంటి సంఘటన చోటు చేసుకున్న యెడల 2017 వ సంవత్సరం భారత ప్రభుత్వం వారు హెచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ చట్టంచేయడం జరిగినది అని తెలియజేసినారు , హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారికి ప్రభుత్వం వారు ఎ ర్ టి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఎ ర్ టి మందులు క్రమం తప్పకుండా వాడేవారికి ఎ ర్ టి ఫించన్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ



కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం లో పౌష్టికాహార మాసోత్సవాలు

**– సూపర్వైజర్ ఎస్ .కె.షకీలా బేగం**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**
కందుకూరు ప్రాజెక్టు ఏ సెక్టార్ లోని సౌత్ కోటిరెడ్డినగర్ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ ఎస్.కె. షకీలా బేగం పౌష్టికాహార మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టివిటీ ఐకుఫ్ ఇందులో తల్లిపాల ప్రాముఖ్యత మరియు శుభ్రతను పాటించుట అనే అంశం పై 7 నెల నుండి 3సం పిల్లల తల్లులను గర్భవతులను బాలింతలను ఆహ్వానించి పిల్లలకు 6 నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలని 7వ నెల నుండి ఆ పిల్లలకు ఇంట్లో రాగులు జొన్నలు కొర్రలు లాంటి పొడులతో, బియ్యం పప్పు కలిపి చేసిన రవ్వ లాంటి పదార్థాల తో కొంచెం జావ లాగ చేసి పెట్టాలని అలాగే ఆకుకూరలు కూరగాయలు పండ్లు కూడా మెత్తగా గుజ్జు లాగా చేసి పెట్టాలని అలా మంచి పోషకాహారం పిల్లలకు పెట్టినందువల్ల



పిల్లలు లోప పోషణకు గురికాకుండా మంచి ఆరోగ్యంగా ఉంటారని చెప్పితిమి ఈ కార్యక్రమంలో తల్లులు గర్భవతులు బాలింతలు అంగన్వాడీ కార్యకర్తల తో హ్యాండ్ వాష్ కూడా నిర్వహించినాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఈశ్వరమ్మ పుష్పలత రోహిణి సుజాత నీలిమ మెరమ్మ కేశవ కుమారి యాస్మిన్ షాకిరా ఏఎన్ఎం పల్లవి ఆషా కూడా పాల్గొన్నారు.

# దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన సంతనూతలపాడు ఎస్సై

**చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి**
సంతనూతలపాడు సమీపంలో దెబ్బతిన్న పెద్ద గచ్చులు బ్రిడ్జిని బుధవారం సాయంత్రం సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ వారు ఈ బ్రిడ్జి వద్ద పెద్ద హెూల్ పడటంతో రెడ్ మార్క్ సింబల్ ఏర్పాటు చేసి అడ్డంగా బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఈ బోర్డు పడిపోయినది. దీనిని సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పరిశీలించి తిరిగి బోర్డును




ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారణకు రెడ్ స్టిక్కరింగ్ ఏర్పాటు చేశారు. తదుపరి సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని సత్వరమే దెబ్బతిన్న వంతెనకు మరమ్మత్తులు చెయ్యాలని దీనిపై ఆర్ అండ్ బి అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రస్తుతం ఈ రహదారిలో హెవీ ట్రాఫిక్ ని దృష్టిలో పెట్టుకొని దెబ్బతిన్న వంతెనకు మరమ్మత్తులు నిర్వహించి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ.అజయ్ బాబు ఆర్ అండ్ బి శాఖ వారికి సూచించారు. ఇటీవల ముఖ్యంగా రాత్రి వేళలో దెబ్బతిన్న ఈ వంతెనలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారినది. ఇప్పటికే వంతెన దెబ్బతిని సుమారు 20 రోజులు గడుస్తున్నది. ఆర్ అండ్ బి శాఖ వారు తక్షణమే వంతెన వద్ద ఏర్పడిన పెద్ద హెూల కు మరమ్మత్తు లు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# డిగ్రీ కళాశాలలో పీహెచ్డీ రీసెర్చ్ స్కాలర్స్ సెమినార్

**– టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**
టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు లో, కళాశాల రీసెర్చ్ సెంటర్ కు వివిధ విభాగాల్లో కేటాయించబడిన రీసెర్చ్ స్కాలర్స్ తమ పరిశోధన కు సంబంధించిన అంశం మీద సెమినార్ సినాప్సిస్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల పురోగమనంలో ఇది మరొక ముందడుగు అని తెలియజేశారు. తమ కళాశాలలో ఉన్న నైపుణ్యం గల అధ్యాపకులను ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం రీసెర్చ్ గైడ్స్ గా గుర్తించడం రీసెర్చ్ స్కాలర్స్ ని కేటాయించడం జరిగిందని, అందులో భాగంగానే బుధవారం ఈ సెమినార్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రీసెర్చ్ స్కాలర్స్ అందరూ అధ్యయనం చేసి, తమ తమ గైడ్స్ తో చర్చించి తమ విలువైన పరిశోధనలను సమాజానికి అందించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు. అనంతరం వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం, భౌతిక శాస్త్రం ఆంగ్ల విభాగాలకు చెందిన పరిశోధకులు తమ యొక్క పరిశోధనలో ఉన్న పురోగతిని సెమినార్ ద్వారా



ఇతరులతో పంచుకున్నారు. అనుభవం గల అధ్యాపకులు ఇచ్చిన సూచనలను, సలహాలను నమోదు చేసుకొని భవిష్యత్తులో తమ పరిశోధనలో వినియోగించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వి శ్రీహరి, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఐ అనూష, డాక్టర్ కె వి పద్మావతి, డాక్టర్ కే సుజాతఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిఎస్టి 2.0 పై వక్తృత్వ పోటీలు

**– కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జిఎస్టి2.0 పై విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీలను ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 పై విద్యార్థులు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండడం వల్ల, వస్తువుల కొనుగోలు, వినిమయం లు సక్రమంగా జరుగుతాయన్నారు. పోటీలను ఉప్పు చెరువు, రెండవ సచివాలయం జిఎస్టి నోడల్ అధికారిణి వడ్డే కొండమ్మ , అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎం. బలరామిరెడ్డి పర్యవేక్షించారు. వక్తృత్వ పోటీల్లో కే. కీర్తన సీనియర్ బైపిసి ప్రథమ, సుచరిత జూనియర్ ఎంపీసీ. ద్వితీయ, టి. లక్ష్మీ కావ్య సీనియర్ సీఈసీ. తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి బహుమతులతో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేశారు. ఈకార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావు వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చుండూరి బాబురావుగారు అర్థశాస్త్ర అధ్యాపకులు ఎం. మాలకొండయ్య పాల్గొన్నారు.

# నెట్ సెంటర్ నిర్వహకుల స్వార్థం ఆధార్ సెంటర్ కు గ్రహణం

**– ఉలవపాడు ప్రాంతీయులకు వెతలు**

**ఉలవపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి**



నెట్ సెంటర్ నిర్వాహకుల స్వార్థం పుణ్యమా అని పలువురు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉలవపాడు సచివాలయం త్రీ లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు. కొంతమంది నెట్ సెంటర్,మీ సేవ వాళ్ళు కలిసి ఆధార్ సెంటర్ ని ఆపేయాలని చూస్తున్నారు. మంగళవారం ఎంపీడీవోని తీసుకొని వచ్చి ఆధార్ సెంటర్ ని మూసి వేయించారు. ఆ నెట్ సెంటర్ వాళ్లకి ఇన్కమ్ తగ్గిందని మా ఆధార్ సెంటర్ మీద దాడి చేశారు. గిరిజనులకి ఎంతో సహాయంగా ఉన్న ఆధార్ సెంటర్ ని మూవి వేయించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం మేము చలానా వసూలు చేస్తున్నాము చలానా వచ్చి 125 రూపాయలు కార్డు పేమెంట్ 125 రూపాలు విత్ లామినేషన్ చేసి ఇస్తున్నాము కార్డు కూడా మేమే ఇస్తున్నాము చేస్తుంటే ఇలా నెట్ సెంటర్ల వాళ్ళు మమ్మల్ని ఆపేయాలని చూస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# పడమటి వడ్డె పాలెం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం

**– సూపర్వైజర్ ఎల్. లక్ష్మీదేవి**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



కందుకూరు ప్రాజెక్టు అర్బన్ బి సెక్టార్ లోని పడమటి వడ్డీ పాలెం అంగనవాడి కేంద్రం నందు సిడిపిఓ కే ఉషారాణి ఆదేశాల మేరకు 8వ రాష్ట్రీయ పోషణ్ మహా ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం తల్లులను సమావేశపరిచి ఐ వై సి ఎఫ్, తల్లిపాల ప్రాముఖ్యత గురించి హ్యాండ్ వాష్ గురించి గర్భవతులకు బాలింతలకు తీసుకోవాల్సిన ఆహారం గురించి బిడ్డ పుట్టిన వెంటన ముర్రు పాలు పట్టించాలని ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తరువాత బిడ్డకు అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలని, బిడ్డ కు రెండు సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు కొనసాగించాలని, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే అదనపు ఆహారం బాలామృతము, పాలు గుడ్లు పిల్లలకు తినిపించాలని ,, తెలియజేయడం జరిగినది కార్ జరిగినది అవగాహన ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ ఎల్ లక్ష్మీదేవి, అంగన్వాడి వర్కర్ ఎం అంజలి.ఆయా పద్మజా రాణి తల్లులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**



పోషణ మాసోత్సవం కార్యక్రమం లో భాగంగా బుధవారం కనిగిరి సెక్టార్ “ ఎన్జీవోకాలనీ అంగన్వాడీ సెంటర్ లో సూపర్ వైసర్ సుమతి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమెఐ వై సి ఎఫ్ పద్ధతులు అయినటువంటి బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం, 6నెలలు వరకు కేవలం తల్లిపాలు, ఏడవ నెల నుండి అదనపు పోషకహారం, రెండు సంవత్సరాలుసంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడం వంటి విషయాలు తెలియచేసారు. అనంతరం ఎక్కువ నెలలు తల్లిపాలు ఇచ్చిన నలుగురు మదర్స్ కు బహుమతి ప్రదానం చేసి తల్లులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ సుజాత, ఏఎన్ఎమ్ దొరసానమ్మ, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు

## మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

ప్రజలకి చేరువ ప్రతినిధి



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను పాటిస్తూ.. నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్ఐ.లు రామా రావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, వివిధ సెక్షన్లకు చెందిన డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గంధ మహోత్సవ ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ

కనిగిరి/ పామూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



పామూరు పట్టణం సిఎస్పురం రోడ్డులో గల వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామీ వారి గంధ మహోత్సవ-ఉరుసు ఆహ్వాన పోస్టర్ దర్గా కమిటీ సభ్యులు దర్గా వద్ద మంగళవారం ఆవిష్కరించారు. దర్గా కమిటీ ఉపాధ్యక్షులు షేకే మీరా మోదిన్ మాట్లాడుతూ పామూరులో గత 48 సంవత్సరాల నుండి కులాలకు మతాలకు అతీతంగా జరుపుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని వారి 49వ గంధము మరియు ఉరుసు12-10-2025 ఆదివారంరాత్రి అంగరంగ వైభవంగా జరుగును. ఈ గంధమోత్సవ కార్యక్రమానికి భక్తులు అందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. వచ్చిన భక్తులకు దాతల సహకారంతో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించి తెల్లవారుజామున 5 గంటలకు భక్తులకు గంధం, తాంబూలాలు, తీర్థ ప్రసాదాలు పంచిపెట్టే కార్యక్రమం జరుగును అని అన్నారు .ఈ కార్యక్రమానికి దర్గా ప్రెసిడెంట్ షేక్ పులి ఖాసిం, ఉపాధ్యక్షులు షేక్ మీరా మొహిద్దిన్, ప్రధాన కార్యదర్శి కోడిగుంపల షేక్ నాయబ్ రసూల్, ట్రెజరర్ షేక్ హాజీ గౌస్, కమిటీ సభ్యులు పత్తు మస్తాన్, (పులి )షేక్ నాయబ, డీజే షేక్ గౌస్ బాషా, షేక్ గయాజ్, షేక్ మహబూబ్ పీరా, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## తహసీల్దార్ కార్యాలయానికి కాంప్యూటర్ ప్రింటర్ బహూకరన

- దాత విద్యా కమిటీ చైర్మన్ ఉప్పు సాయి బాబా.



మండల కేంద్రమైన మర్రిపూడి తాసిల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ ప్రింటర్ బహుకరించిన దాత విద్యా కమిటీ చైర్మన్ ఉప్పు సాయి బాబా,బుధవారం తాసిల్దార్ జనార్ధన్,ఆర్.ఐ రాజశేఖర్ లు కు ప్రింటర్ ని అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, మర్రిపూడి సొసైటీ ప్రెసిడెంట్ యర్ర మోతు శ్రీనివాసులు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ,మాజీ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చెరెడ్డి నర్సారెడ్డి,మండల మాజీ వైస్ ఎంపీపీ గొంటు హనుమారెడ్డి, ఉప్పు రమణయ్య ఉన్నారు.

## కొండపి నియోజకవర్గానికి వెలుగొండ జలాలు

- డీపీఆర్ సిద్ధం చేయాలీ
- మంత్రి డోలా శ్రీ

ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి



వెలుగొండ జలాలు కొండపి నియోజకవర్గానికి తీసుకొచ్చేందుకు అవసరమైన డిపిఆర్ సిద్ధం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో మంత్రి స్వామి సమీక్షించారు. మంత్రి డా. స్వామి కృషితో వెలుగొండ నుంచి పునుగోడు రిజర్వాయర్ ద్వారా కొండపి ప్రాంతంలోని పాలేరు పరివాహక ప్రాంతంలోని చెరువులకు 1.06 టీఎంసీల నీటిని ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఇటీవల అనుమతులు ఇచ్చింది. వెలుగొండ పూర్తయ్యాక ఆ నీటిని తూర్పు ప్రధాన కాలువ ద్వారా పునుగోడు రిజర్వాయర్ నుంచి కాలువ ద్వారా నియోజకవర్గంలోని చెరువులకు తీసుకొచ్చేందుకు డిపిఆర్ సిద్ధం చేయాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు.

# ఓబీ కంపెనీలలో పూర్తిస్థాయి రక్షణ సూత్రాలు అమలు చేయాలి

- ఫిట్నెస్ యంత్రాలనే నడపాలి
- ప్రజాస్వామిక పద్ధతిలో నాయకులకు పాత్రికేయులకు
- సందర్శనకు అనుమతి ఇవ్వాలి
- కర్నే బాబురావు డిమాండ్

ప్రజలకి చేరువ ప్రతినిధి

మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ఓబీ కంపెనీలలో పూర్తిస్థాయి రక్షణ సూత్రాలు అమలు చేయాలని ఫిట్నెస్ అయిన యంత్రాలను మాత్రమే నడిపేలా చూడాలని ప్రజాస్వామ్య పద్ధతిలో కార్మిక సంఘాల నాయకులు గాని పాత్రికేయులు గాని సమస్య ఉన్నప్పుడు ఆయా ప్రాంతాలను సందర్శించే విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు మంగళవారం నాడు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావుకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ మల్లెపల్లి ఓసి లో ఇటీవల మట్టి వెలికితీత పనుల కాంట్రాక్ట్ పొందిన గౌరవ్ ఓబి కంపెనీ పూర్తిస్థాయి కండిషన్ లో ఉన్న భారీ యంత్రాలను ప్రవేశపెట్టాల్సి ఉంది అందుకు విరుద్ధంగా సర్వేడ్ ఆఫ్ అయిన యంత్రాలను, మరమ్మతులకు వచ్చిన యంత్రాలను ప్రవేశపెట్టి వాటికి ఎలాంటి ఫిట్నెస్ లేకుండా క్వారీలో నడుపుతున్నారని ఫలితంగా అట్టి యంత్రాలు క్వారీలో ఎక్కడ పడితే అక్కడే ఆగిపోతున్నాయి నడవడానికి మొరాయిస్తున్నాయన్నారు వాటిని గ్యారేజీకి తరలించాలంటే కొన్ని గంటల సమయం పడుతోంది వేరే వెహికల్ పెట్టి లాగించుకొని పోవాల్సిన పరిస్థితి కండిషన్లో లేని యంత్రాలను నడిపే ప్రయత్నంలో భాగంగా ప్రమాదాలకు కూడా అవకాశం ఉంది ఈ అంశంపై యాజమాన్యం తక్షణ విభాగం ఆధ్వర్యంలో తనిఖీ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అదేవిధంగా గౌరవ్ ఓబి కంపెనీ దగ్గరకి కార్మిక సంఘాలు యూనియన్ లీడర్లు జర్నలిస్టులు సందర్శనకు వెళితే గేటు వద్ద సెక్యూరిటీ గార్డులు అన్ని సరిగా ఉంటే గౌరవం ఓబి యాజమాన్యానికి ఎందుకు అంత ఉలుకు అనేది అర్థం కావడం లేదు దయచేసి అలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రజాస్వామ్యక పద్ధతుల్లో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా చూసే విధంగా గౌరవ ఓబి కంపెనీ యాజమాన్యానికి తగు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు గౌరవ్ ఓబి కంపెనీలో కండిషన్లో ఉన్న భారీ యంత్రాలను, వాహనాలను మాత్రమే అనుమతించాలి రక్షణ విభాగం ఆధ్వర్యంలో అన్ని యంత్రాలను తనిఖీ చేయాలి మెడికల్ విటిసి సంబంధిత యంత్రాలపై శిక్షణ లేకుండా ఎవరిని అనుమతించరాదు వీటికి శిక్షణ సమయంలో డ్యూటీ లకు అనుమతించరాదు డీజీఎంఎస్ గైడ్ లైన్స్ మరియు కోల్ మైన్స్ రెగ్యులేషన్ ప్రకారం (సి ఎం అర్)సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు హాల్ రోడ్ లను, వ్యక్తిగత రక్షణ పరికరాల ధరింపు, మద్యపానం, ఇతర మత్తు పదార్థాల సేవింపు, సీట్ బెల్ట్ ధరింపు, సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన, అగ్ని ప్రమాదాలు , ప్రాథమిక వైద్యం,క్యాంటీన్లో పరిశుభ్రతను రక్షణ సూత్రాలు అమలు లైటింగ్ మరియు గ్యారేజీలో ప్రతిరోజు రక్షణ తనిఖీ నిర్వహించాలి, ఎండి ఆదేశానుసారం ప్రతిరోజు ఎస్ఓపి కార్యక్రమం రక్షణ ప్రతిజ్ఞ క్రమం తప్పకుండా నిర్వహించాలి దీనిపై అధికారుల మరియు హెడ్ ఓవర్ మెన్ ల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలి రిజిస్టర్లలో నమోదు చేయాలి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కూడా వారానికి ఒకసారి తనిఖీ నిర్వహించాలి

అని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.




# నిర్వీర్యమౌతున్న సచివాలయ వ్యవస్థ.

- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజలకి చేరువ ప్రతినిధి

కనిగిరి పట్టణంలోని ఒకటవ సచివాలయమును మున్సిపల్ చైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేయగా తొమ్మిది మంది ఉద్యోగులకుగాను ఇద్దరు మాత్రమే ఉండటంతో చూసి అవాక్కు అయిపోయి రికార్డులను పరిశీలించగా సచివాలయంలో ఉండవలసిన ఉద్యోగస్తులు సర్వేల పేరుతో సర్వేలు చేయకుండా ప్రజలకు అందుబాటులో లేక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తునట్టుగా తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సచివాలయ ఉద్యోగస్తులకు కొన్ని పరిమితమైన ఉద్యోగ బాధ్యతలే అప్పచెప్పి వారి ద్వారా ప్రజలకు అవసరమయ్యే అన్ని రకముల సేవలను ప్రజలకు అందే విధంగా ఉండేదని, ప్రస్తుతము అలా కాక సచివాల సిబ్బందిని ప్రభుత్వము రకరకాల సర్వేల పేరుతో వారిని బయటకు పంపి సచివాలయంలో ఎవరు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందనీ ఆయన అన్నారు, అలా కాక వాలంటీర్ల చేయవలసిన పనులన్నీ సచివాలయ సిబ్బందితో చేయిస్తూ సచివాలయ సిబ్బంది వారు చేయవలసిన పనులు చేయక మధ్యలో ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని , ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే పరిశీలించి చర్యలు తీసుకొని సచివాలయ ఉద్యోగస్తులు సచివాలయంలో ఉద్యోగం చేసే విధంగా వారిఉద్యోగ బాధ్యతలు వారిని నిర్వచించే విధంగా వారిపై ఒత్తిడి తెచ్చి ఉద్యోగం చేయించుకోవాలని ఆయన కోరినారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఉండవలసిన అత్యవసరమైన మరియు ముఖ్యమైన రికార్డులు (జనన మరియు మరణ



రికార్డులు) సచివాలయంలో ఒక గదిలో భద్రత లేకుండా ఉండుట చూసిన చైర్మన్ అవాక్కయి రికార్డులు ఇక్కడ పడవేసి పురపాల సంఘ కార్యాలయము నకు జనన మరణ ధ్రువపత్రుల కొరకు వచ్చేవారికి రికార్డు అందుబాటులో లేదా కనిపించలేదని చెప్పి వారిని తిరిగి పంపడం ఎంతవరకు సబబు అని ఆయన అక్కడ ఉద్యోగస్తులను నిలదీశారు. సచివాలయంలో ఉద్యోగస్తులపై అజమాయిషిగా నోడల్ అధికారులను నియమించి ఉన్నారాని. కానీ అజమానిషి అధికారులు ఏమి పట్టించుకోక అజమాయిషి కోల్పోయినందున సచివాలయాలు నిర్వీర్మైపోతున్నాయని, రికార్డు పరిస్థితి చూస్తే దారుణంగా ఉందని వెంటనే అధికారులు రికార్డు పరిశీలించి రికార్డులను భద్ర పరచ వలసిందిగా ఆదేశించారు

# వాల్మీకి జీవితము మానవతకు స్ఫూర్తి

- ఎల్.బి. స్టేడియంలో వాల్మీకి జయంతి ఘనంగా జరుపుకున్నాం

ప్రజలకి చేరువ ప్రతినిధి

భారత సాహిత్యంలో మొదటి మహాకావ్యం అయిన రామాయణ రచయిత, మానవతా సంక్షేమానికి కృషి చేసిన సత్యవంతుడు వాల్మీకి మహర్షి జీవితము తరాల తరాల వారికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర క్రీడా సంస్థ అధ్యక్షుడు శివసేన రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకత్వంలో, వాల్మీకి జయంతి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర క్రీడా సంస్థ ఆధ్వర్యంలో ఎల్.బి. స్టేడియంలో, హైదరాబాద్ ఘనంగా జరుపుకోబడింది. ఈ సందర్భంగా మాట్లాడిన



అధ్యక్షుడు శివసేన రెడ్డి వాల్మీకి మహర్షి జీవితం ప్రతి వ్యక్తి పెద్ద వ్యక్తి కావడానికి జన్మమే ముఖ్యమని కాదుబీ మన ఎంపిక చేసిన మార్గం, చేసిన పుణ్యకార్యాల ద్వారానే గొప్పతనం సాధ్యమని చెప్పారు.

అతను రామాయణం, 24,000 సంస్కృత శ్లోకాలు, సుమారు 4.82 లక్షల పదాలతో, మాతృకర్తవ్యం, రాజకర్తవ్యం, పుత్ర కర్తవ్యం, స్నేహం, దాంపత్య భక్తి, ప్రేమ, సంబంధాలు, సమర్పణ, యుద్ధం, రాజకీయాలు, పాలన, నిజాయితీ, భక్తి, సంభాషణ నైపుణ్యాలు, జీవన విలువలు వంటి సార్వజన్య పాఠాలను అందిస్తున్నదని పేర్కొన్నారు. అతను మానవతకు ఇంత గొప్ప, ఆధ్యాత్మిక మరియు నైతిక విలువలతో నిండిన మహాకావ్యాన్ని బహుకరించిన వాల్మీకి మహర్షి ప్రతి వ్యక్తి గౌరవం, నమస్కారానికి అర్హుడని చేర్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, అసిస్టెంట్ డైరెక్టర్లు కే.ఆర్. భట్టర్, కళ్యాణి, పీఆర్.ఓ. కలేరు సురేష్, అలాగే కోచులు, సిబ్బంది, తరగతి ఐవి ఉద్యోగులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు మాదకద్రవ్యాలనివారణపై అవగాహన

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఖాజావలి పాల్గొని మాదకద్రవ్యాల నివారణపై ఈగల్ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ.కే. రవికృష్ణ, ఐ జి పి ఈగల్, వి. హర్షవర్ధన్ రాజు ఎస్పీ ప్రకాశం జిల్లా ఆదేశాల మేరకు డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రకాశం జిల్లాలోని కనిగిరలో గల ఆల్ఫా అగ్రికల్చర్ కాలేజీ లో డీఎస్సీ ట్రైనింగ్ లో ఉన్న టీచర్స్ కు ఈగల్ టీం వారు, కనిగిరి సిఐ ఎస్.కె ఖాజావలి ఎంఈఓ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పిస్తూ వాటికి ఏ విధంగా దూరంగా ఉండాలన్నది వారికి తెలిపారు,నేటి సమాజంలో యువత డాగ్స్ కి ఏ విధంగా అడిక్ట్ అవుతున్నారన్నదివిద్యార్థులు మాదకద్రవ్యాలు సేవించినట్లయితే వారి ప్రవర్తన లో కలిగే మార్పులు ఏవిధంగా ఉంటుందనేది వివరించారు.

విద్యార్థుల్లో ప్రవర్తన మార్పు గమనించినట్లయితే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి ఫోన్ చేసి తెలియజేయాలన్నారు,డ్రగ్స్ కి ఎడిట్ అయిన వారిని రీ అడిక్షన్ సెంటర్లో




జాయిన్ చేసి వారికి ట్రీట్మెంట్ ఇవ్వటం జరుగుతుందనీ డ్రగ్స్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు సమాజంలో జరుగుచున్న సైబర్ క్రైమ్ డిజిటల్ అరెస్ట్ గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ లను



వివరించారు.


# 'కింగ్ 100' షురూ

అగ్ర కథానాయకుడు నాగార్జున కెరీర్‌లో మైలురాయిలాంటి వందో చిత్రం షురూ అయ్యింది. సోమవారం పూజా కార్యక్రమాలతో చిత్రాన్ని లాంచనంగా ప్రారంభించారు. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కిన ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తోంది. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రంలో నాగార్జున కనిపించే విధానం కొత్తగా ఉంటుందని సమాచారం. మిగిలిన నటీనటులు, సాంకేతిక బృందం వివరాల్ని త్వరలోనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.



# దీపికకు పరోక్షంగా సపోర్ట్ చేసిన త్రిప్తి డిమ్రీ

వరుస ప్రాజెక్ట్‌ల నుంచి దీపికా పదుకొణెను తొలగించడం ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆమెపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇక ప్రభాస్-సందీప్ వంగా కాంబోలో రానున్న 'స్పిరిట్'లో మొదట దీపికను అనుకొని అనంతరం ఆమె స్థానంలోకి త్రిప్తి డిమ్రీని ఎంపిక చేశారు. దీంతో వీరిద్దరి మధ్య గ్యాప్ వచ్చిందని వార్తలు వచ్చాయి. తాజాగా వీటికి త్రిప్తి చెక్ పెట్టారు.సోషల్ మీడియాలో ఒక యూజర్ దీపిక అంకితభావాన్ని తెలుపుతూ ఓ పోస్ట్ పెట్టారు. 'రామ్ లీల'లో ఆమె ఓ పాట కోసం ఎంతో కష్టపడ్డారని 30 కేజీల బరువు ఉన్న లెహెంగా ధరించి డ్యాన్స్ చేశారని ఆ యూజర్ రాసుకొచ్చారు. తన కాలికి రక్తం వస్తున్నప్పటికీ ఆమె ఆపకుండా నృత్యం చేశారని తెలిపారు. ఈ పోస్ట్‌ను త్రిప్తి లైక్ చేశారు. దీంతో దీపికకు త్రిప్తి మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందంటూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు.



కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్.. నేను దర్శకత్వం వహించడం లేదు: స్పష్టతనిచ్చిన దర్శకుడు ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి కాగా, ఈ సినిమాకు సంబంధించి ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొదట ఇందులో దీపికను తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. తర్వాత ఆమె స్థానంలో త్రిప్తి ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.





# యశ్.. సైన్స్ ఫిక్షన్?

కథానాయకుడు యశ్ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. వాటిలో 'రామాయణ' తొలి భాగం చిత్రీకరణ ఇప్పటికే పూర్తి కాగా.. 'టాక్సిక్' ముగింపు దశ చిత్రీకరణలో ఉంది. అయితే వీటి తర్వాత ఆయన చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా తేలలేదు. ప్రముఖ తమిళ దర్శకుడు 'సర్దార్' ఫేమ్ పీఎస్ మిత్రన్ ఓ కథ వినిపించినట్లు గతంలో వార్తలు వినిపించినా.. ఆ తర్వాత దాని విషయంలో ఏ పురోగతి కనిపించలేదు. అయితే ప్రస్తుతం ఈ సినిమా విషయమై మళ్లీ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. మిత్రన్ సిద్ధం చేసిన సైన్స్ ఫిక్షన్ కథపై యశ్ సానుకూలంగా స్పందించారని సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే ఈ ప్రాజెక్ట్ కార్యరూపంలోకి వచ్చే అవకాశముంది. మిత్రన్ ప్రస్తుతం కార్తితో 'సర్దార్ 2'ను తెరకెక్కిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సీక్వెల్ వచ్చే ఏడాది ఆరంభంలో తెరపైకి వచ్చే అవకాశముంది.




# బద్రీనాథ్‌లో రజనీకాంత్

చిత్రీకరణలతో ఎప్పుడూ తీరిక లేకుండా గడిపే అగ్రహీరో రజనీకాంత్.. అప్పుడప్పుడూ సినిమాల షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి ఆధ్యాత్మిక యాత్రకి వెళుతుంటారనే సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మరోసారి హిమాలయాల పర్యటనకి వెళ్లారు. ఇందులో భాగంగానే మొదటగా ఆయన రిషికేశ్‌లోని స్వామి దయానంద ఆశ్రమానికి వెళ్లి.. తన గురు సుధానంద సరస్వతి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అనంతరం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుతం వీటికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

# యాక్షన్ అవతారం




ప్రముఖ నటుడు అర్జున్ సర్జా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సీతా పయనం'. ఐశ్వర్య అర్జున్, నిరంజన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. శ్రీరామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మిస్తోంది. సత్యరాజ్, ప్రకాశ్‌రాజ్, కోవై సరళ, అర్జున్, ధృవ సర్జా ఇతర కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. ధృవ సర్జా పుట్టినరోజు సందర్భంగా సినిమాలోని ఆయన లుక్‌ని సోమవారం విడుదల చేశారు. "శక్తిమంతమైన కథ, పాత్రలతో రూపొందుతున్న చిత్రమిది. ధృవ సర్జా యాక్షన్ అవతారం అందరినీ ఆకట్టుకుంటుంది. ఆయన, అర్జున్ పాత్రలు సినిమాకి కీలకం. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకి మంచి స్పందన లభించింది. త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: జి.బాలమురుగన్, కూర్పు: అయూబ్‌ఖాన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: అనూప్ రూబెన్స్.



# రూ.60 కోట్ల చీటింగ్ కేసు.. శిల్పాశెట్టిని ప్రశ్నించిన పోలీసులు

ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.



# 11 రోజులు.. రూ.308 కోట్లు.. 'ఓజీ' రికార్డు

పవన్ కల్యాణ్ అభిమానులు ఊహించినట్టే 'ఓజీ' కలెక్షన్లలో రికార్డు సృష్టించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ అత్యధిక వసూళ్లు (గ్రాస్) సాధించిన తెలుగు సినిమాగా నిలిచింది. సెప్టెంబరు 25న విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో రూ.308 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. 'రూల్స్ లేవు. చట్టాలు లేవు. గంభీర 'లా' మాత్రమే ఉంది. ఇతడే ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎక్స్‌లో సినిమా వసూళ్ల వివరాలు ప్రకటించింది.విడుదల రోజే 'ఓజీ' రూ.154 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఈ స్థాయి కలెక్షన్లు పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే రికార్డు. దాదాపు రూ.300 కోట్ల కలెక్షన్లతో వెంకటేశ్ - అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పటివరకు ఈ ఏడాదిలో టాప్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఫుల్‌రన్ కలెక్షన్లను 'ఓజీ' 11 రోజుల్లోనే అధిగమించింది. వీరాభిమాని దర్శకుడై సినిమా చేస్తే ఎలా ఉంటుందో సుజీత్ 'ఓజీ'తో చూపించారు. ఓజస్ గంభీరగా పవన్‌ను తెరపై స్టైలిష్‌గా ఆవిష్కరించారు. ఈ సినిమా, దాని విజయం కేవలం ట్రైలర్ లాంటివన్న సుజీత్.. భవిష్యత్తులో దానికి రెట్టింపు సందడి ఉంటుందని ప్రీక్వెల్, సీక్వెల్‌ని ఖరారు చేశారు. ప్రీక్వెల్‌లో అకీరా నందన్ (పవన్ తనయుడు) ఉంటాడా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. ఇప్పుడే చెబితే థ్రిల్ ఉండదన్నారు.